నమస్తే తెలంగాణ నిపుణ
Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

03.
23 అక్టోబర్ 2024
పేజీలు 8


**విశిష్ట్ సేవా మెడల్**

హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు అధికారులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులు జూలై 20న అందజేశారు. ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) బీ చంద్రశేఖర్‌ను రాష్ట్రపతి పరమ్ విశిష్ఠ్ సేవా మెడల్ (పీవీఎస్ఎం)తో సత్కరించారు. చంద్రశేఖర్ హైదరాబాద్ దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీ కమాండెంట్‌గా పని చేశారు. అదేవిధంగా ఏఎఫ్ఐ కమాండెంట్ ఎయిర్ మార్షల్ ఎస్ శ్రీనివాస్ అతి విశిష్ఠ్ సేవా మెడల్ (ఏవీఎస్ఎం)ను అందుకున్నారు.

# 2024-25లో 'చేయూత' పథకానికి కేటాయించిన బడ్జెట్?

## సామాజిక నిర్మితి అంశాలు, ప్రభుత్వ విధానాలు

**గ్రూప్-2, 3 ప్రత్యేకం**
**సోషియాలజీ**



1. **స్టేట్‌మెంట్స్**
ఎ. ఉత్పాదనలో కీలకమైన యువతరం జనాభా తగ్గి వృద్ధుల జానభా పెరుగుతున్న పరిణామాన్ని ఆర్థిక శాస్త్రవేత్తలు సిల్వర్ సునామీగా పేర్కొంటున్నారు
బి. 2022 ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 65 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధుల జనాభా 77.1 కోట్లు
సి. దేశంలో 60 సంవత్సరాల వయసు దాటిన వృద్ధుల జనాభా 2024లో సుమారు 10 కోట్లు ఉండగా, 2050 నాటికి ఈ సంఖ్య 24 కోట్లకు చేరుకునే అవకాశముందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, బి, సి సరైనవి

2. **కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకానికి సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) ఈ పథకం కింద 18 సంవత్సరాల వయసు దాటిన అవివాహిత మహిళలకు వారి వివాహ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయాన్ని అందిస్తున్నది
2) రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు,మైనారిటీల వర్గాలకు, ఆర్థికంగా వెను కబడిన ఉన్నత వర్గాల మహిళలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు
3) ప్రేమ వివాహాలతో పాటు అన్ని కులాంతర వివాహాలకు కూడా ఈ పథకాన్ని అనువర్తింపజేస్తున్నారు
4) వివాహాల పరంగా పేద వర్గాలను ఆదుకోవడంతో పాటు బాల్యవివాహాలను తగ్గించడం ఈ పథకంలో కీలక అంశం

3. **స్టేట్‌మెంట్స్**
ఎ. సమగ్ర శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసీడీఎస్) అంగన్‌వాడీ కేంద్రాల సేవల ప్రాజెక్టుగా పిలుస్తున్నారు
బి. ఐసీడీఎస్‌లో భాగంగా రాష్ట్రంలో 149 ప్రాజెక్టుల ద్వారా 35700 అంగన్‌వాడీ కేంద్రాలు బాల్య విద్యతోపాటు సూక్ష్మపోషకాలు, అనుబంధ పోషణ, ఆరోగ్య సంరక్షణకు అవసరమైన సేవలను అందిస్తున్నాయి
సి. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో యునిసెఫ్ 50 శాతం వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) బి సరైనది, ఎ, సి తప్పు
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, బి, సి సరైనవి

4. **సమాజంలోని వివిధ బలహీన వర్గాలకు ఆర్థిక భద్రతను కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 2023, డిసెంబర్ నుంచి 2024 మే నెల వరకు 43 లక్షల మంది లబ్ధిదారులకు ఏ పథకంలో భాగంగా రూ.5774 కోట్లు పంపిణీ చేసింది?**
1) ఆసరా పథకం
2) చేయూత పెన్షన్ పథకం
3) భరోసా పెన్షన్ పథకం
4) పైవేవీ కావు

5. **సరికాని స్టేట్‌మెంట్స్ (తెలంగాణ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే-2022-23 ప్రకారం)**
1) తెలంగాణలో పురుషుల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 81.8 శాతం కాగా జాతీయ స్థాయిలో ఈ రేటు 83.2 శాతం
2) తెలంగాణలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 50.4 శాతం కాగా జాతీయ స్థాయిలో ఈ రేటు 39.8 శాతం
3) 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు గల శ్రామిక జనాభా నిష్పత్తి తెలంగాణలో 63.4 శాతం ఉండగా, జాతీయ స్థాయిలో ఈ నిష్పత్తి 59.5 శాతం
4) తెలంగాణలో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు ఎక్కువగా ఉంది

6. **కార్మిక శక్తిలో నిరుద్యోగుల శాతాన్ని ఏమని పిలుస్తారు?**
1) నిరుద్యోగిత శాతం
2) నిరుద్యోగిత రేటు
3) నిరుద్యోగిత సగటు
4) నిరుద్యోగిత అంచనా

7. **పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే డేటా ప్రకారం 2022-23 నాటికి శ్రామిక శక్తిలో (15 నుంచి 59 సంవత్సరాల వయసు) నిరుద్యోగిత రేటు జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో ....**
1) ఎక్కువ 2) తక్కువ
3) జాతీయ స్థాయితో సమానం
4) పైవేవీ కావు

8. **తెలంగాణ వ్యవసాయ గణన 2015-16 ప్రకారం రాష్ట్రంలో సగటు కమతం పరిమాణం ఒక హెక్టార్ కాగా వ్యవసాయ గణన 2021-22 ప్రకారం సగటు కమతం పరిమాణం?**
1) 0.98 హెక్టార్ 2) 0.89 హెక్టార్
3) 0.84 హెక్టార్ 4) 0.79 హెక్టార్

9. **స్టేట్‌మెంట్స్**
ఎ. బంజరు భూములు, నివాస స్థలాలు, అర్హత లేని రైతులు కూడా రైతుబంధు పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ పథకాన్ని సంస్కరించి 'రైతుభరోసా' పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కార్యాచరణను రూపొందిస్తున్నది
బి. ప్రతిపాదిత రైతు భరోసా పథకంలో అర్హులైన రైతులకు, కౌలు రైతులకు సంవత్సరానికి ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు
సి. రైతుభరోసా పథకంలో భాగంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ, బి సరైనవి, సి తప్పు
2) ఎ, సి సరైనవి, బి తప్పు
3) ఎ, బి తప్పు, సి సరైనది
4) ఎ, సి తప్పు, బి సరైనది

10. **అభయహస్తం ఆరు గ్యారంటీల్లో సరికాని అంశం?**
1) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీకి ఎల్‌పీజీ సిలిండర్లు
2) యువ వికాసం, రైతు భరోసా
3) ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి
4) ఆరోగ్య రక్షణ, విద్య, ఉపాధి కల్పన

11. **గృహజ్యోతి పథకం కింద ఆర్హులైన పేదలకు గృహావసరాలకు ఎన్ని యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారు?**
1) 100 2) 150 3) 200 4) 250

12. **రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల సంఖ్య?**
1) 281.71 లక్షలు 2) 279.81 లక్షలు
3) 291.81 లక్షలు 4) 295.95 లక్షలు

13. **జతపర్చండి?**

| పథకం | ప్రయోజనం |
|---|---|
| ఎ. చేయూత | 1. వరి పంటలకు రూ.500 బోనస్ |
| బి. రైతుభరోసా | 2. నెలవారీ ఆర్థిక సహాయం రూ.2500 |
| సి. మహాలక్ష్మి | 3. నెలవారీ పింఛన్ రూ.4 వేలు |
| డి. యువ వికాసం | 4. రూ.5 లక్షల ఆర్థిక సహాయం |

1) ఎ-1, బి-3, సి-4, డి-2
2) ఎ-4, బి-2, సి-3, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-3, బి-1, సి-2, డి-4

14. **చేయూత పథకంలో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సదుపాయాన్ని ఎన్ని లక్షలకు పెంచారు?**
1) రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు
2) రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షలకు
3) రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షలకు
4) రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు

15. **తెలంగాణలో 'షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం?**
1) 2015 2) 2016
3) 2017 4) 2018

16. **రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన చిన్న, సన్నకారు రైతులు బీడు భూములు, సాగు యోగ్యంలేని భూములకు సాగునీటి సదుపాయాన్ని కల్పించే లక్ష్యంతో ప్రారంభించిన పథకం?**
1) గిరి సాగు 2) గిరి జల
3) గిరి వికాసం 4) గిరి భూమిపుత్ర

17. **రాష్ట్రంలో పేదరిక రేఖకు దిగువన ఉన్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల యూనిట్ వ్యయంతో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్న పథకం పేరు?**
1) అంబేద్కర్ కలల సాకారం
2) అంబేద్కర్ అభయహస్తం
3) అంబేద్కర్ రుణ పెట్టుబడి
4) అంబేద్కర్ ఆదరణ

18. **ఇందిరమ్మ ఇండ్లు అనే కార్యక్రమంలో భాగంగా అర్హులైన పేదలకు రాబోయే ఐదు సంవత్సరాల్లో నిర్మించ తలపెట్టిన ఇండ్ల సంఖ్య?**
1) 22.50 లక్షలు 2) 20.40 లక్షలు
3) 19.60 లక్షలు 4) 18.50 లక్షలు

19. **రాష్ట్రంలోని రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీకి హామీ ఇచ్చిన డిక్లరేషన్?**
1) కామారెడ్డి రైతు డిక్లరేషన్
2) నిజామాబాద్ రైతాంగ డిక్లరేషన్
3) తుక్కుగూడ రైతు డిక్లరేషన్
4) వరంగల్ రైతు డిక్లరేషన్

20. **2024-25 బడ్జెట్‌లో చేయూత పెన్షన్ పథకానికి కేటాయించిన బడ్జెట్?**
1) రూ.14,861 కోట్లు
2) రూ.18,680 కోట్లు
3) రూ.12,460 కోట్లు
4) రూ.20,480 కోట్లు

21. **2023-24లో ప్రస్తుత ధరల వద్ద తలసరి ఆదాయం జాతీయ స్థాయిలో రూ.1,83, 236 కాగా రాష్ట్రంలో తలసరి ఆదాయం ....**
1) 3,74,289 2) 3,47,800
3) 3,47,299 4) 3,34,879

22. **రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.10 లక్షల జీవిత బీమా సదుపాయం కల్పించడానికి ప్రారంభించిన పథకం?**
1) రాజీవ్‌గాంధీ జీవిత బీమా పథకం
2) ఇందిరాగాంధీ జీవిత బీమా పథకం
3) ముఖ్యమంత్రి జీవిత బీమా పథకం
4) సావిత్రీబాయి పూలే జీవిత బీమా పథకం

23. **రాష్ట్రంలోని దాదాపు 63 లక్షల మంది మహిళలను విజయవంతమైన వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపకల్పన చేసిన పథకం?**
1) ఇందిరా మహిళా శక్తి పథకం
2) ఇందిరా సాధికారత పథకం
3) మహిళా శక్తి సదన్ పథకం
4) మహిళా స్వశక్తికారణ్ పరియోజన

24. **బాల్య విద్య కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద సార్వత్రిక, అధిక నాణ్యత గల ప్రీ స్కూల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం?**
1) పోషణ్ భీ పఢాయి భీ
2) పోషణ్ అభియాన్ ఉన్నతి
3) పోషణ్ సమృద్ధి పరోపకార్
4) పోషణ్ సహాయ్ పరిణితి

25. **భారత ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం దేశంలో అసమానతల అంచనాకు సంబంధించి అసమానతల సూచిక అయిన గిని ఇండెక్స్ గ్రామీణ ప్రాంతాల్లో ఏ మేరకు తగ్గింది?**
1) 0.283 నుంచి 0.266కు
2) 0.285 నుంచి 0.276కు
3) 0.280 నుంచి 0.268కు
4) 0.276 నుంచి 0.258కు

26. **ఆర్థిక సమ్మిళిత పురోగతికి ప్రతిబింబంగా పరిగణించే బ్యాంక్ ఖాతాల సంఖ్యా పరంగా పరిశీలిస్తే దేశంలో ఆర్థిక వ్యవస్థలో వయోజనుల బ్యాంక్ ఖాతాలు 2011లో 35 శాతం ఉండగా 2021 నాటికి ఎంత శాతానికి పెరిగింది?**
1) 70 2) 72 3) 75 4) 77

27. **స్టేట్‌మెంట్స్**
ఎ. జాతీయ స్థాయిలో జనన సమయంలో లింగ నిష్పత్తి 2014-15లో 918 ఉండగా, 2023-24 నాటికి 930కి పెరిగింది
బి. దేశంలో మహిళల సంక్షేమం, సాధికారత పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు 2014-15లో రూ.97,134 కోట్లు ఉండగా, 2024-25లో రూ.3.10 లక్షల కోట్లకు అంటే 218.9 శాతం పెరిగింది
సి. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద శిక్షణ పొందిన వారిలో మహిళల భాగస్వామ్యం 2016లో 42.7 శాతం ఉండగా 2024లో 52.3 శాతానికి పెరిగింది
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ, బి సరైనవి, సి తప్పు
3) ఎ, బి, సి సరైనవి
4) ఎ, బి, సి తప్పు

28. **జతపరచండి.**

| పథకం | లక్ష్యం |
|---|---|
| ఎ. నిశిత | 1. పాఠశాల బోర్డుల్లో సమానత్వం |
| బి. పరాఖ్ | 2. ఆటల ఆధారిత స్కూల్ ప్రిపరేషన్ మాడ్యూల్ |
| సి. విద్యాప్రవేష్ | 3. ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ |
| డి. దీక్ష | 4. రిజిస్టర్డ్ యూజర్లకు ఇ-కంటెంట్ అందుబాటులో ఉంచడం |

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-4, సి-3, డి-1 4) ఎ-3, బి-1, సి-2, డి-4

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-4, | 4-2, |
| 5-4, | 6-2, | 7-1, | 8-2, |
| 9-1, | 10-4, | 11-3, | 12-1, |
| 13-4, | 14-4 | 15-3, | 16-3, |
| 17-2, | 18-1, | 19-4, | 20-1, |
| 21-3, | 22-2, | 23-1, | 24-1, |
| 25-1, | 26-4, | 27-3, | 28-4. |


**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827


